

'గ్రామ అభివృద్ధికి సహకరించాలి '

నవతెలంగాణ - మహమ్మదాబాద్

మండల పరిధిలోని మంగంపేట్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ 10 లక్షల నిధులతో మంగళవారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో దశలవారీగా ప్రతి వార్డులో సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజీ పనులను దశలవారీగా ప్రారంభిస్తామన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ ప్రజలను సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్,రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, వార్డ్ నెంబర్ వెంకటయ్య, దేవరకద్ర వెంకటయ్య, బాలయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

1 బుధవారం 1 మార్చి 2023

ఐటీ పార్కును సందర్శించిన జెపీఎన్‌సీ విద్యార్థులు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పట్టణానికి అతి సమీపంలో దివిటిపల్లి దగ్గర నిర్మిస్తున్న ఐటీ పార్కులు మంగళవారం జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ ఇక్కడ పరిశ్రమలు వస్తే ఇక్కడ ఇంజనీరింగ్ సాంకేతిక విద్య చదివిన విద్య వారికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఇక్కడ అనేక పరిశ్రమలు రావడానికి అవకాశం ఉందన్నారు.

పౌండేషన్ల హవా ?

- ట్రస్టుల పేరుతో ప్రజల్లోకి ప్రముఖులు
- ప్రధాన పార్టీలకు దీటుగా ప్రచారం
- ప్రజల మధ్యకు ఐక్యత ఫౌండేషన్ ఉప్పల ట్రస్టు
- ఈసారి స్వతంత్రులదే హవా
- సాధారణ ఎన్నికలను తలపిస్తున్న సభలు
- జోడోయాత్ర పాదయాత్రల పేరుతో ప్రజల మధ్యకు నాయకులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికలకు ఏడాది ముందుగానే ప్రచారం ఊపందుకున్నది. ఇంకా ఏ పార్టీలో చేరని ఎన్నారైలు సామాజిక సేవ చేసే నాయకులు, ఫౌండేషన్ల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలకు దీటుగా ప్రచారాలు చేసుకుంటున్నారు. ఈసారి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో స్వతంత్రులదే హవా అన్నట్లుగా ప్రచారం కొనసాగుతోంది. టీఆర్ఎస్‌కు పక్కలో బల్లెం అన్నట్లుగా సొంత పార్టీలోనే వేరుకుంపట్లు పెట్టుకుంటున్నారు. ముఖ్యంగా పాదయాత్రలు జోడోయాత్ర హాట్ సీ హార్ట్ గడపగడపకు పవనన్న జెండా పేరుతో నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రచారాలు ఊపందుకున్నాయి.

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటికే సాధారణ ఎన్నికలను తలపిస్తున్న ప్రచారం నిర్వహిస్తున్నారు. అధికార పార్టీ బీఆర్ఎస్‌కు అసమతి తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్ పార్టీ గీటుగా అధికార పార్టీ నాయకుల్ని ఎండగడుతూ వస్తున్నారు. అటు కాంగ్రెస్ ఇటు బీఆర్ఎస్ రాకుండా స్వతంత్ర అభ్యర్థులు హల్చల్ సష్టిస్తున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం లో సామాజిక సేవా కార్యక్రమాలు చేసేవారు ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పుట్టిన గంటకు సేవ చేయాలన్న తలంపుతో ఇటీవల అమెరికా నుంచి సొంత దేశానికి వచ్చారు. మొదట తన సంపాదించిన దాంట్లో కొంత మేరకు ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన వచ్చింది. అందుకే ఐక్యత ఫౌండేషన్ స్థాపించారు. ఈ ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సీసీ రోడ్లు మొదలుకొని పాఠశాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసే వరకు మెరుగైన వైద్యం మొదలుకొని నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ దుస్తులు బూట్ల పంపిణీ చేస్తున్నారు. మంగళవారం ఐక్యత ఫౌండేషన్ కోసం ప్రారంభించిన మండల కార్యాలయం ప్రారంభం కోసం వచ్చిన ప్రజలను చూస్తే ప్రధాన రాజకీయ పార్టీలు ఉలిక్కిపడతాయి. ఏ రాజకీయ పార్టీలు లేకుండా కమిటీలు వేయకుండా మండల కేంద్రానికి పదివేల మంది వచ్చారంటే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పట్ల ఈ ప్రాంతాలకు ఉన విమానం ఏ పాటిదో తెలుస్తుంది. ఇప్పటివరకు ఇదే నియోజకవర్గానికి చెందిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సొంత ఊరు తలకొండపల్లి మండల కేంద్రం ఇతనిది. తల కొండ పెల్లి మండల జడ్పీటీసీగా ఉన్న ఉప్పల వెంకటేష్ మండల కేంద్రంలో మంచిపట్టుంది. ఇక్కడ ఎక్కువ మంది ఎంపీటీసీ, సర్పంచులను సింగిల్ విండో అధ్యక్షుని గెలిపించుకున్నారు.





సొంత ఇంటి నిర్మాణం సీసీ రోడ్లు, నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ వంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అచ్చంపేట, కొల్లాపూర్, నాగర్ కర్నూల్ లో అధికార పార్టీకి తలనొప్పిగా మారింది. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా విప్ గా ఉన్న గువ్వల బాలరాజు గువ్వలకు ప్రత్యామ్నాయంగా ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు భరత ప్రసాద్ ప్రజల మధ్య ఉంటున్నారు. జడ్పీటీసీ గా గెలిచిన తర్వాత జెడ్పిచైర్మన్ అవకాశాన్ని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వల్లనే చేజారిపోయిందని భరత్ ప్రసాద్ గుర్రుగా ఉన్నారు. రెండోసారి సైతం అవకాశం రాకుండా చేసిన ఎమ్మెల్యే గువ్వలపై ఈసారి భరత్ ప్రసాద్ తిరుగుబాటు బావుట ఎగిరేసే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ హాస్పిటల్స్ జూడోలో భాగంగా బీసీసీ అధ్యక్షులు వంశీకష్ణ విస్తత ప్రచారం నిర్వహిస్తున్నారు. డాక్టర్‌గా సౌమ్యుడుగా ఈయనకు మంచి పేరుంది.నాగర్‌కర్నూల్ లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కి ఈసారి ఎదురేలేదనే ప్రచారం ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కుమారుడు రంగంలో ఉంటే నాగం జనార్ధన్ రెడ్డి కూచుకులకు మద్దతు ఇస్తే మర్రి జనార్ధన్ రెడ్డికి ఓటమి ఖాయం అనే ప్రచారం ఉంది. ఇరువురు ఒక అంగీకారానికి వచ్చి కలిసి పని చేస్తే ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి సులభంగా గెలుస్తారని ప్రచారం జరుగుతుంది.

కొల్లాపూర్ పరిస్థితి మరి దయనీయం. బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రచారంలో బాగా వెనుకబడిపోయాడు. అధికార టీఆర్ఎస్ నుంచి జూపల్లికి అవకాశం వస్తే గెలుపు ఖాయం. కాంగ్రెస్ నుంచి జూపల్లి పోటీ చేసిన అతి సునాయాసంగా గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి అభిలాష రావు, జగదీశ్వరరావు సైతం విస్తతంగా ప్రచారం చేస్తున్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొల్లాపూర్,అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయి. కనిపి స్తున్నాయి. నాగర్ కర్నూల్ లో సైతం కాంగ్రెస్ నాయకులు ఒక అంగీకారానికి వచ్చి దామోదర్ రెడ్డి వర్గాన్ని కలుపుకొని పోతే గెలుపు ఢోకా లేదు.

నీటి ట్యాంకు ప్రారంభం

నవతెలంగాణ- బాలానగర్

తన సొంత నిధులతో నీటి ట్యాంకు బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ పని తీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన దళితవాడ కలనీ మహిళ లో వ్యక్తం చేశారు. తమ నీటి కష్టాలను తీర్చిన సర్పంచ్ శ్రీమతి విజయలక్ష్మి తిరుపతికి మహిళలు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో బాలా నగర్ కార్యదర్శి జగన్ నాయక్ ,డిప్యూటీ సర్పంచ్ గిరిధర్ రావు ,వార్డు సభ్యులు శ్రీనివాస్ ,రమేష్ ,యువకులు భాస్కర్ గౌడ్,శ్రీకాంత్ ,రాము మరియు కాలనీ మహిళలు,పెద్దలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో గిరిజనుల చేరిక

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని సురారం గ్రామ పంచాయితీ పరిధిలోని కుంటనోపుతండాకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హైదరాబాద్ జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేర రాబీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ్లానాయక్ ఆధ్వర్యంలో కుంటనోపుతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు రాజు, రవి, శ్రీను, నర్సింహ,రాజులు ఎమ్మెల్యే సి.లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

'ప్రతి విద్యార్థి సైంటిస్ట్ కావాలి '

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రతి విద్యార్థి కూడా ఒక సైంటిస్ట్ కావాలని సైన్స్ ద్వారానే జ్ఞానం పెరుగుతుందని హెచ్ఎం రవికుమార్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు చేసినటువంటి నూతన ప్రయోగాలను మండల కేంద్రంలోని ఉన్న సెంటిమెంట్ హై స్కూల్ చైతన్య భారత్ హై స్కూల్ విద్యార్థులు, విద్యార్థులు తయారుచేసిన వస్తువులను చూశామన్నారు. అదునతన కొత్త ప్రయోగలు చేసిన విధ్యార్థులను అభినందిచారు. రాబోవు రోజులలో మీరందరూ సైన్స్ రంగంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జాతీయస్థాయిలో పతకాలు సాధించడం అభినందనీయం '

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జాతీయస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు పతకాలు సాధించడం అభినందనీయమని జిల్లా వాలీబాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ చెన్న వీరయ్య అన్నారు. జడ్చర్ల పట్టణంలో ఇటీవలే జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం జిల్లా కేంద్రంలోని వీరన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభినందించారు. అనంతరం చెన్న వీరయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కరాటే, ఇతర క్రీడల్లో రాణించాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని కోరారు. ఎ సీనియర్ కరాటే మాస్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ కరాటే పోటీల్లో ఆయా విభాగాల్లో శ్లోక, అనూష, శ్రావణి, హారిక ప్రథమ, సంజన, ఎ.అనూష, నందిని ద్వితీయ, అఖిల మూడోస్థానంలో నిలిచి పతకాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, ఉర్దూ మీడియం హెచ్ఎం అయేషా, పీఈటీ గీత, కరాటే మాస్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

మిడ్జిల్ : మండలంలోని బైరంపల్లి గ్రామానికి చెందిన బోడరాజు యొక్క కుమారుడు బోడ అనిల్ కుమార్ వయస్సు 17 సంవత్సరాలు తప్పిపోయాడని భార్య బోడ జ్యోతి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాములాల్ నాయక్ తెలిపారు . ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం జనవరి 21 తారీకు 2023 నాడు జడ్చర్లకు వెళ్లి పండ్లు పండ్లు తీసుకొని వస్తానని చెప్పి వెళ్లిపోయాడు కానీ ఈరోజు వరకు ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల బంధువుల ఇంట్లో అంత వెతికిన ప్రయోజనం లేకపోయేసరికి మంగళవారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు నమోదు చేసినట్లు తెలిపారు.

జేఈఈ మెయిన్స్ బీఆర్క్‌లో వాగ్దేవి విద్యార్థులు ప్రతిభ

మహబూబ్ నగర్ : జేఈఈ మెయిన్స్ బీఆర్క్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు 90 పైగా పర్శంటైల్ సాధించి జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని. కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ఆ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్వహించే జేఈఈ మెయిన్స్ బీఆర్క్ రెండవ సెషన్ పేపర్2లో కూడా ఇదే విధంగా ప్రతిభ కనబరిచి అత్యుత్తమ పర్శంటైల్ సాధించి జిల్లా ఖ్యాతిని దేశ నలుమూలలో చాటాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జి పావని అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



మత్స్య సహకార సంఘం ఎన్నిక

నవ తెలంగాణ - మహమ్మదాబాద్

మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి మహమ్మదాబాద్,మత్స్య సహకార సంఘం అధ్యక్ష ఎన్నిక కోసం 22 మంది నామినేషన్ వేసి ప్రచారం ఉత్సాహంగా సాగించారు . మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో మొత్తం 151 మంది ఓటు వేయలలలూల్సి ఉండగా 139 ఓట్లు పోలయ్యాయి. అందులో 129 ఓట్లు సరైనవి కాగా 10 ఓట్లు చెల్లని ఓట్లుగా పడ్డాయి. అయితే మొత్తం ఓట్లు లెక్కించగా అత్యధికంగా 80 ఓట్లు కొత్త నరసింహులు 00కి రాఘుడం వలన మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా మామిళ్ళ కేశవులు, ఉపాధ్యక్షులుగాదయ్యాల సత్తయ్యఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఎన్నికల అధికారి బి లావణ్య, ప్రిసైడింగ్ అధికారి భాషన్న, పోలింగ్ స్టాఫ్ నాగరాజు, విక్రమ్ సాయి, రాఘవేంద్రరావు, ముదిరాజ్ సంఘ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ- రాజాపూర్



తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు మార్చి 1,2,3వ తేదీలలో నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడలో నిర్వహించనున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సభావాట్ చందర్ నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ గిరిజన సంఘం నిరంతరం పనిచేస్తూ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మూడవ మహాసభలు 2023 మార్చి 1,2,3 తేదీలలో మిర్యాలగూడ (నల్లగొండ)జిల్లాలో ఉంటాయన్నారు.

ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

నవ తెలంగాణ- మిడ్జిల్

కులమతా బేధం లేకుండా మనుషులందరూ సమానమేనని సర్పంచ్ అత్తర్ బేగం మాజీ సర్పంచ్ రఫీ మండల గిర్దవరి రామాంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి నెల ప్రతి గ్రామంలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరు కూడా అంటరానితనం పాటించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ఉప సర్పంచ్ శేఖర్, కుమారు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలో విద్యార్థి ప్రతిభ

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో మాడ్రన్ హైస్కూల్ విద్యార్థి గెలుపొందినట్లు మాస్టర్ జాంగిర్ భాషా కాలనీ తెలిపారు. మంగళవారం పాఠశాలల్లో పి సాయి ప్రణతి కుమార్ మాస్టర్ సన్మానించినట్లు వారు తెలిపారు.ఈ పోటీలకు వివిధ దేశాల, నేపాల్, శ్రీలంక,బంగ్లాదేశ్,దుబాయ్, నుంచి విద్యార్థి విద్యార్థులు హజరైయ్యారని తెలిపారు. ఈ పోటీలకు పట్టణానికి చెందిన మోడ్రన్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు కింగ్ షోతో ఖాన్, కరాటే శిక్షణ పొందుతున్నారని, ఫౌండర్ జాంగిర్ పాషా ఖాద్రి తెలిపారు.ఈ విద్యార్థి అండర్. 13 సంవత్సరాల కాటాస్ విభాగంలో పి సాయి ప్రణీత్ కుమార్,, బంగారు పతకం సాధించారు, వారిని,, మోడ్రన్ హైస్కూల్లో ఘనంగా సన్మానించారు. అనంతరం హెడ్మాస్టర్ దోమ దత్తు మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో పథకం సాధించడం మాకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల పీఈటీ విలియమ్, ఖాజా నిజాముద్దీన్, కరాటే బ్లాక్ బెల్ట్, ఆంజనేయులు,ఖాజా పాషా పాల్గొన్నారు.

మండల పరిషత్ ఎంపీపీ ఎన్నిక వాయిదా

నవతెలంగాణ - మిడ్జిల్

మండల పరిషత్తు ఎంపీపీ ఎన్నిక కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎలక్షన్ అధికారి మధుసూదన్ గౌడ్ తెలిపారు. ఈనెల 27న ఎంపీపీ ఎన్నిక నిర్వహించాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఎంపీపీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కానీ మండలంలో తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా ఎంపీపీ నామినేషనుకు ఒకరు కూడా వేయకపోవడంతో మండల పరిషత్ ఎంపీపీ ఎన్నికల్లో వాయిదా వేసినట్లు అని తెలిపారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎన్నిక ఎప్పుడు నిర్వహించేది త్వరలో తేదీ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లక్ష్మి ఎంపీ ఓ అనురాధ పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

నవ తెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు బాలు, ఉప సర్పంచ్ మల్లమ్మ, టైలర్ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రమేష్ ,ప్రధాన కార్యదర్శి నరసింహ, పర్వతాలు, సద్దాం ,యాదయ్య ,జంగయ్య, రవి, పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారు '

నవ తెలంగాణ -మిడ్జిల్

ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మాటల గారడీతో ప్రజలను మోసం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో ప్రజల బుద్ధి చెప్తారని జడ్చర్ల నియోజకవర్గం బీజేపీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి మధుసూదన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని వల్లభరావు పల్లి, గ్రామంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసి సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వమే నిర్మిస్తుందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్తారని తెలిపారు. కేంద్ర నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందని కేంద్ర పథకాలను ప్రజల్లోకి తెలియకుండా తెలంగాణ ప్రభుత్వం అణచివేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, రాబోతుల శ్రీనివాస్ గౌడ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన

బాలానగర్ : స్వచ్ఛభారత్ గ్రామాలలో పనులు ఎలా జరుగుతున్నాయని రెండవ రోజు మండల పరిధిలోని కేతి రెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం స్వచ్ఛభారత్ పై అవగాహన సదస్సు అధికారులు కల్పించారు. అనంతరం ఎంపీడీవో కృష్ణారావు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే స్వచ్ఛభారత్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలన్నారు.గ్రామంలో చెత్తాచెదారం ఎక్కడ వేయకుండా డబ్బాలో నిలువ చేసి డాక్టర్లు వేయాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల శాఖ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శ

గండీడ్ : మండల పరిధిలోని బల్సర్ గొండ గ్రామానికి చెందిన జగన్నాథ్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడుశ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,గ్రామ సర్పంచ్ వనజాకరుణాకర్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు రామచంద్రరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జిన్నారంగోపాల్,గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

మార్చి చివరలో ఐటీ బిల్డింగ్ ప్రారంభం : మంత్రి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణానికి అతి సమీపంలో నిర్మించబడుతున్న ఐటీ బిల్డింగ్ ను ఈనెల చివరలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కే తారక రామారావు చేతులు మీదుగా ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం దివిటిపల్లి దగ్గర ఐటి బిల్డింగుల లో విలేకరులతో మాట్లాడుతూ వలస జిల్లాల్లో అందరికీ ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు వస్తుంటే కిరాయి మనుషులు ప్రజలకు దూరమైన పార్టీలు అసత్య ప్రచారం చేస్తూ అడ్డుకుంటున్నాయని వారు అన్నారు. ఇలాంటి ఊర కుక్కల బౌ బౌకు భయపడమని వారు తెలిపారు. ఇక్కడ ఏళ్ల తరబడి అధికారం లో ఉండి మంత్రి పదవులు అనుభవించి కనీసం త్రాగడానికి కూడా నీళ్లు అందించలేని ఈ పార్టీలు మాకు నీతులు చెబుతారా అని వారు ప్రశ్నించారు. అనుభవంతో సలహాలు ఇస్తే స్వీకరిస్తామని అడ్డుకుంటే ఊరుకోబోమని వారు హెచ్చరించారు. ఇవే పరిశ్రమలకు రాష్ట్రంలోని ఇతర జిల్లాలు మంత్రులు వెంటపడి అడుగుతున్న రాష్ట్ర పార్టీ పెద్దలు పాలమూరు జిల్లాలోని పెట్టడానికి ఇష్టపడుతున్నారని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసమే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని ఒక్క పరిశ్రమ దగ్గర పదివేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఐటీ టవర్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద పరిశ్రమ సెల్ టవర్ 400 ఎకరాలలో ఎలక్ట్రానిక్ ఎనర్జీ పార్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో స్థానికులుగా ఈ జిల్లా ప్రాంత ప్రజలకు క్షేత్రీయంగా ఉపాధి లభిస్తుందని ధీమ వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్, జెపిఎన్సి కళాశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ - మహమ్మదాబాద్

ధరణి పోటల్ ఎలా ఉంది భూములకు సంబంధించి క్రాయా విక్రయాలు ఎలా జరుగుతు న్నాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ మహ మ్మదాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని తహసీల్దార్, డిప్యూటి తహసీల్దార్, గదితో పాటు వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన అంజిలమ్మ అనే మహిళతో కలెక్టర్ మాట్లాడుతూ. తహసీల్దార్ కార్యాలయానికి ఎందుకు వచ్చారు. అని అడిగి తెలుసుకున్నాడు. తన భర్త చనిపోగా తమకు సంబంధించిన భూమిని నా కూతురుకు లక్ష్మి పేరు మీద భూమి పట్ట చేసేందుకు కార్యాలయానికి వచ్చామని కలెక్టర్ కు వివరించారు. ధరణి పోర్టల్ బాగుందా... ఎలా జరుగుతున్నది... మీ భర్త భూమి నీ కూతురిపై భూమి పట్ట చేస్తున్నారు. మీ ఇష్టంగానే చేస్తున్నారాట్లా...అని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజ లను అడగగా కార్యాలయంలో ఏమన్నా ఇబ్బందులు ఏమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎలాంటి ఇబ్బందులు ఏమీలేవని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు,డిప్యూటి తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ యాదయ్య సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచాలి : కలెక్టర్

హన్వాడ : మన ఊరు మన బడి కింద చేపట్టిన పాఠశాల పనులను వేగవంతం చేసి, పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని డ,ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆయన తహసీల్దార్ కార్యాలయంలోని గదులను పరిశీలించారు. ధరణి విభాగాన్ని తనిఖీ చేసి ధరణి కింద ఇప్పటి వరకు వచ్చిన పరిష్కరించిన దరఖాస్తులు పెండింగ్ దరఖాస్తులపై తహసీల్దార్ బక్క శ్రీనివాసులు ద్వారా అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా రికార్డులను ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పక్కనే ఉన్న ఎంపీడీవో కార్యాలయంలోని గదులను పరిశీలించారు. ఎంతమంది టీఏలు పనిచేస్తున్నారని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ద్వారా సమాచారం తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సురేష్ ,మండల ఎంపీపీ బాలరాజ్ రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ రమణారెడ్డి ,కో ఆప్షన్ సభ్యులు మన ఎంపీటీసీ కల్పన,ఎంపీడీవో ధనుంజయ గౌడ్, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు పాల్గొన్నారు.



అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- 5000 టయోటా ఫార్చునర్ స్వాధీనం
- జిల్లా ఎస్పీ కే నరసింహ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాజాపూర్ పోలీసులు స్టేషన్ పరిధిలో ఏటీఎం చోరీ కేసులో అంతర్ ముఠాని రాష్ట్రాన్ని అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి మాట్లాడారు. ఫిబ్రవరి 10వ తేదీ మధ్యాహ్నం 2.30 నిమిషాలకు రాజాపూర్ మండల కేంద్రంలో టాటా ఇండి క్యాష్ ఏటీఎంలో చోరీ జరిగిందని ఫిర్యాదు మేరకు 3 టీములు ఏర్పాటు చేసి విచారణ మొదలుపెట్టినట్లు వారు తెలిపారు. క్రైం నెం. 59/2023 నేరం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ ఏటీఎంలో రూ. 7,82,300 నగదు చోరీ జరిగిందని, బ్యాంకు ద్వారా ఫిర్యాదు అందుకున్నట్లు తెలిపారు. నేడు ఉదయం అదే ప్రాంతంలో అనుమానా స్పందనంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి విచారణ చేయగా అసలు విషయంలో బయటకు వచ్చాయన్నారు. నిందితుల నుండిఆస్తి రికవరీ నికర నగదు రూ. 5,000, ఫార్చ్యూనర్ కారు,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు వారు తెలిపారు. గుర్ గగన్ సింగ్‌డిలో, అమీర్ సింగ్, భటిండా జిల్లా, పంజాబ్ రాష్ట్రం, భూపేందర్ సింగ్ , అవతార్ సింగ్ ఈ ఇద్దరి అరెస్టు చేశామని తెలిపారు.: సందీప్ సింగ్ ఏ నిక్కా సింగ్ పరారీలో ఉన్నారని వీరి కోసం పోలీస్ వేటా కొనసాగుతుందని వారు అన్నారు.ఈ అంతరాష్ట్ర ముఠా తెలంగాణలోని రాజాపూర్ ఏటీఎం, సంగారెడ్డి ఎటిఎం మరియు నల్గొండ జిల్లాలోని చిట్యాల ఏటీఎంలో దొంగతనం చేసినామని ఒప్పుకున్నారని తెలిపారు.గతంలోని వీరినేరి చరిత్ర గతంలో వీళ్ళు పలు రాష్ట్రాలలో అనగా పంజాబ్, రాజస్థాన్ చండీగర్ ఉత్తరాఖండ్లలో ఇదే మాదిరిగా ఏటీఎం దొంగతనాలు చేసి 2012 సంవత్సరంలో జైలుకు వెళ్లినట్లు వారు తెలిపారు. జిల్లా పోలీస్ అధికారుల నిర్ణయం మేరకు వీరిపై పీడీ చట్టాన్ని పెడతామని వెల్లడించారు.ఈ ఇన్వెస్టిగేషన్ నందు డీఎస్పీ మహేష్, సీసీఎస్ డిఎస్.పి కే.లక్ష్మణ్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జములప్ప , ఎండి ఇఫ్తాకార్ అహ్మద్, బాలానగర్ ఎస్సై, రాజాపూర్ ఎస్సై పాల్గొన్నారు.

అమృత అక్షర కాన్సెప్ట్స్ పాఠశాలలో జాతీయ సైన్స్‌డే





వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని అమృత అక్షర, టైం కిడ్స్ కాన్సెప్ట్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత అక్షర టైం కిడ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ఎం ఎస్ నాగేష్ చందర్, బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ హేమలత విజ్ఞానమేలాను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో వివిధ రకాల ప్రయోగాలు రూపొందించి పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేష్ చందర్ మాట్లాడుతూ ప్రస్తుతం తయారుచేసిన ప్రాజెక్టులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విజ్ఞాన శాస్త్రం పై పట్టు సాధించడంతో రాష్ట్రం, దేశ అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని కోరారు. సమాజంలో నిరూపణకు నిలబడని మూఢ నమ్మకాలను వదిలి, శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఆసియా ఖండంలో విజ్ఞాన శాస్త్రం లో నోబెల్ బహుమతి అందుకున్న ఏకైక వ్యక్తిగా సర్ సివి రామన్ చరిత్ర సృష్టించారన్నారు. భారతదేశం నుంచి విద్యావంతులంతా విదేశాలకు వెళ్లి శాస్త్ర పరిశోధనలు చేసే వారన్నారు. అలాంటి సమయంలో సర్ సివి రామన్ భారతదేశంలోనే ఉంటూ విజ్ఞాన శాస్త్రం పై పట్టు సాధించడంతో పాటు 1927లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందాడన్నారు. నా మతం సైన్సు దానిని నేను జీవితాంతం ఆరాధిస్తా అని ప్రకటించి తుది శ్వాస వరకు శాస్త్రాన్వేషణలో గడిపిన గొప్ప దార్శనికుడు సివి రామన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, ఉపాధ్యాయురాలు పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.





సమస్యల సాధనకు అంగన్వాడీల సమ్మె : జిల్లా గౌరవ అధ్యక్షుడు

వనపర్తి : అంగన్వాడీల సమస్యల సాధన కోసం బుధవారం నుంచి చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్ల సమావేశాన్ని ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మార్చి 1, 2, 3 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేపట్టబోతున్నామని తెలిపారు. మార్చి 1న వనపర్తి సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా, మార్చి 2, 3 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వంటావార్పు ఉంటు ందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు పెద్దఎత్తున తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించాలని, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి టౌన్ నాయకులు విజ్జులత, శ్రీదేవి, కష్ణవేణి, సునీత, విజయభారతి, రాధ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



పెద్దమందడి : స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ రక్షిత కే మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్ట్ కోసం పెండింగ్ కేసులు , స్టేషన్ రికార్డులు తది తర విషయాలను ఎస్ఐ హరిప్రసాద్‌ను అడిగి తెలుసు కున్నారు. పరిశీలనలో రికార్డ్స్ నిర్వహణ, కేసుల విచారణ సరిగ్గా చేపట్టనందున ఎస్ఐకి చార్జ్ మెమో జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పారదర్శకంగా విచారణ చేపట్టి ప్రజలకు భరోసా కల్పించాలని అన్నారు. బాధితుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఆయిల్‌ఫామ్ సాగుతో ఆర్థికంగా ఎదగాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవ తెలంగాణ - వనపర్తి

ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి రైతులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో ఆయిల్ ఫామ్ మొక్కల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను అన్ని రకాల ఆదుకునేలా సబ్సిడీతో పరికరాలు అందించి ఆయిల్ ఫామ్ మొక్కలు సరఫరా చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 2831 ఎకరాలలో ఆలాగే మొక్కలు సాగు చేశారని ఈ ఏడాది మూడు వేల ఎకరాల వరకు ఆయిల్ మొక్కలు సాగు చేసేలా వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు.2023- 24 సంవత్సరంలో ప్రణాళికా ప్రకా రంగా ఆయిల్‌ఫామ్ తోటలసాగుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిజిటల్ క్రాప్ బుకింగ్ చేపట్టాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం చేయించాలన్నారు. రైతు వేదికలను పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకు రావాలని సూచించారు. కస్టమ్ హైరింగ్ సెంటర్ లను పూర్తి స్థాయిలో వినియో గించాలన్నారు.రైతులకు వాటిపై పూర్తిస్థాయిలో అవగా హన కల్పించాలన్నారు.ఉపాధి హామీ పథకం కింద అమ లులో ఉన్న వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించా లన్నారు. పీఎం కిసాన్ పథకానికి అర్హులైన రైతుల ఈ కేవైసీ త్వరితగతిన పూర్తి చేయా లన్నారు. మల్బరీ , కూరగాయల సాగు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉద్యానపట్టు అధికారి సురేష్, అగ్రికల్చర్ అధి కారి సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి స్వరాన్ సింగ్, నర్సింలు, జిల్లావ్యవసాయ,విస్తరణఅధికారులు పాల్గొన్నారు.



ఘనంగా టైలర్స్ డే..



వనపర్తి : సమాజ సేవకుడు ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో మంగళవారం 'టైలర్స్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ ఆనంద్ రెడ్డి ప్రేమ్ టైలర్ మన్యంతో కలిసి కేక్ కట్ చేసి టైలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కుట్టు మిషన్ రూపొందించిన ఐజాక్ మెరిట్ సింగర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వాహనదారులకు హెల్మెట్ ప్రదానం, అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ 1811 అక్టోబర్ 27న ఐజాక్ మెరిట్ సింగర్ తన పిల్లలందరికీ బట్టలు కొనివ్వలేని స్థితిలో కుట్టుమిషన్‌ను తయారు చేయాలని తలచాడన్నారు. సరిగ్గా అప్పుడే బోస్టన్ వెళ్లి అక్కడ జాన్ ఎ.లెరో, షేర్‌బర్న్, సి బ్లేడ్‌గెట్ దగ్గర ఉన్న కుట్టు పరికరాన్ని పరిశీలించాడని పేర్కొన్నారు. ఇలాంటిది ఏదైనా కనిపెడితే ముందు తన పిల్లలకు రకరకాల బట్టలు కుట్టి ఇవ్వొచ్చని భా వించి ఎన్నో ప్రయోగాలు చేశాడన్నారు. అతడి శ్రమ ఫలించి ప్రయోగం సక్సెస్ అయి కుట్టు మిషన్ ఆవిష్కృతమైందన్నారు. తన 64 సంవత్సరాల వయసులో ఎంతో సంపదను.. పేరును కూడగట్టిన సింగర్ ఇంగ్లండ్‌లో మరణించాడన్నారు. ఇప్పుడు అతడు లేకపోయినా అతడు తయారు చేసిన కుట్టుమిషన్ ఫార్ములా ప్రకారమే మిషన్లు తయారై మనం వేసుకునే దుస్తులు తయారవుతున్నాయన్నారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు పాల్గొని ప్రసంగించారు. ప్రేమ్ టైలర్ మన్యం స్వచ్ఛందంగా హెల్మెట్ అందజేసి అన్నదానం చేపట్టారన్నారు. అంతకుముందు టైలర్లను ముఖ్య అతిథులంతా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సైలు యుగంధర్ రెడ్డి, కౌన్సిలర్ మహేష్, సూర్యవంశం గిరి, టైలర్లు శ్రీనివాసులు, నాగరాజు యాదవ్, ఎండి నయీమ్, మన్యం కుటుంబ సభ్యులు, కావేరి, టైలర్లు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి కృషి : మాజీ మంత్రి



పానగల్ : గిరిజనుల సంక్షేమానికి కృషి చేసినట్లు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శాఖాపూర్ తండా, శాఖాపూర్ , తెల్లరాళ్ళపల్లి తండాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో తండాలను గ్రామ పంచాయతీలుగా చేశానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను కూడా ప్రజలకు తెలియజేసి జరుగుతున్న నష్టంపై వారిని చైతన్య పరచాలని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పాన్ గల్ మండల, ఆయా గ్రామాల ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, జూపల్లి అనుచరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

- మండల స్పెషల్ అధికారి సుధాకర్‌రెడ్డి



వీపనగండ్ల : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంతో పాటు నాణ్యమైన విద్య అందించాలని మండల స్పెషల్ అధికారి సుధాకర్‌రెడ్డి సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశా లను మండల స్పెషల్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠ శాలలో రికార్డులు, కూరగాయలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పాఠశాలలో నెలకొన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహ రెడ్డి, ఎంపీడీవో కథలప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

వీపనగండ్ల : మండలంలోని తుంకుంట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. విద్యార్థులు అధికారులు, ఉపా ధ్యాయులుగా వ్యవహరించారు. హెచ్ఎంగా సాయి కుమార్, కలెక్టర్‌గా శీనివాసులు, డీఈఓగా మానస, ఎంఈఓగా అనిత వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్, సీఆర్పీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

వనపర్తి రూరల్ : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ తెలంగాణ నుంచి వనపర్తి జిల్లా విద్యాశాఖకు పదో తరగతికి సంబంధించిన గణితం, భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రానికి సంబంధించిన అభ్యాస దీపికలు తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మీడియంలలో రావడం జరిగిందని తెలిపారు. వీటిని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులందరికీ పంపిణీ చేయనున్నట్లు వివరి ంచారు.ఈ అభ్యాస దీపికలను ఉపయోగించుకొని పదో తరగతి చదు వుతున్న విద్యార్థులు ఏప్రిల్ నెలలో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీ క్షలలో మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు.

బన్నీకి ఉత్తమ కొరియోగ్రాఫర్ అవార్డు



కొత్తకోట : హైదరాబాద్ బిర్లా మందిర్ భాస్కర ఆడిటోరియంలో తెలంగాణ యువ ఇన్స్పైర్ యూ ట్యూబర్స్ అవార్డ్స్ నిర్వహించారు. ఇం దులో భాగంగా కొత్తకోటకు చెందిన బన్నీ మాస్టర్ చేసిన యూట్యూబ్ కవర్ సాంగ్స్ తెలంగాణలోఉత్తమ యూట్యూబ్ కొరియోగ్రాఫర్‌గా అవార్డు ,ప్రశంసా పత్రాన్ని సాధిం చారు. ఈ అవా ర్డును సీరియల్ నటి చరిష్మా, ఊర్వశి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ నటి రాగిణి పాల్గొన్నారు. తన ప్రతిభను గుర్తించి ఈ అవార్డుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అలరించిన విజ్ఞాన మేళా



వనపర్తిలో..



వనపర్తి రూరల్‌లో..



పెబ్బేరులో..

వనపర్తి : జాతీయ సైన్స్ డే వేడుకలను వనపర్తి జిల్లా కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమాజంలోని పలు అంశాలను తీసుకొని ప్రాజెక్టు వర్కు చేపట్టి ఆయా పాఠశాలల్లో చార్టుల ద్వారా ప్రదర్శించారు. అమృత అక్షర కాన్సెప్ట్ స్కూల్‌లో చేపట్టిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో అమృత అక్షర ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ఎం.ఎస్. నాగేష్ చందర్, బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ హేమలత విజ్ఞాన మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియా ఖండంలో విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న ఏకైక వ్యక్తిగా సర్ సీవీ రామన్ చరిత్ర సృష్టించారన్నారు. సర్ సీవీ రామన్ విజ్ఞాన శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేసి 1927లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందాడన్నారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఉషారాణి, ఉపాధ్యాయులు పద్మజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శన

వనపర్తి రూరల్ : వవనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు సొంతంగా తయారు చేసిన ప్రత్యేకమైన పరికరాలతో వాటి పని విధానాన్ని వివరించారు. విద్యార్థులు పలు ప్రయోగాలను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్‌ఫెర్ ఎంతో ఉపయోగపడుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జవహర్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు మాస్టర్ మైండ్ హైస్కూల్లో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్ అలరి ంచింది. విద్యార్థులు చేసిన విధ రకాల ప్రయోగాలు అందరిని ఆకట్టు కున్నాయి. మంగళవారం భారతరత్న సీవీ రామన్ జయంతిని పురస్కరించుకొని పెబ్బేరులోని మాస్టర్ మైండ్ హైస్కూల్ ఆవరణలో సైన్స్ ఫెయిర్, ఫుడ్ ఫెస్ట్ లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఫిల్ టవర్ నమూనా, సెస్మో గ్రాఫ్, న్యూటన్ క్రాడిల్, ఆర్గానిక్ ఫార్మింగ్ ,సౌర మండల నమూనా, ఏటీఎం పనితీరు, సెన్సార్ ద్వారా ఘాట్ రోడ్డులో ప్రమాదాల నివారణ, భౌతిక, రసాయన ,జీవశాస్త్ర, గణిత శాస్త్ర ప్రయోగశాలల ద్వారా వివిధ ప్రయోగాలపై విద్యార్థులు వివరించారు. ఫుడ్ ఫెస్టివల్ ,మోడ్రన్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు పాఠశాల డైరెక్టర్ ఈ రంగారెడ్డి తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్‌లో అన్ని రకాలైన శాఖాహార, మాంసాహార , దేశియ వంటలు, చిరు తృణధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ విద్యాసంస్థల పుర ప్రముఖులు పెద్ద ఎత్తున సందర్శించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెబ్బేర్ ఎస్సై జగదీశ్వర్, వనపర్తి టౌన్ ఎస్ఐ,బీ. రామస్వామి, పెబ్బేరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, సరోజినీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్‌రెడ్డి ,పాఠశాల కరస్పాండెంట్ లావణ్య , పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తకోటలో..

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తకోట మున్సి పాలిటీ కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్లో మంగళవారం సైన్స్‌ఫేయిర్ నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్, బీఆర్ఎస్ ఉద్యమ నేత చాంద్ పాషా, దాబా యూసుఫ్, రఫీక్, భారత్ దాబా యజమాని సాలార్ ఖాన్ లు పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను తిలకించి అభినం దించారు.కొత్తకోట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాల పాఠశాల, నివేదిత పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. సునీత జాయ్,అకౌంటెంట్ వాకిటి ఆశాజ్యోతి, ఉపాధ్యాయ బృందం ఎం.సుకన్య, కొం డన్న, శైలజ, ఎస్.ఆంజనేయులు,ప్రిన్సిపాల్ మాలతి, ఉపాధ్యా యులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్‌లో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. సైన్స్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 28, మార్చి 1, రెండ్రోజుల పాటు సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో 120 ప్రదర్శనలు దా దాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధి కారి భాస్కర్ సింగ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా షెడ్యూల్ కులాల జిల్లా డిప్యూటీ డైరెక్టర్ హాజరై విద్యార్థుల ప్రదర్శనలు తిలకించి అభినందించారు.పాఠశాల విద్యార్థులే కాక మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలను తిలకించారు . కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లత, గంగాధర్ , పాఠశాల అడ్వైజర్ విశ్వేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

మండలకేంద్రంలోని ప్రాథమిక తూముకుంట, సంగినేని పల్లి, కల్వరాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంకుంటలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 30 మంది విద్యార్థులు రకరకాల ఫుడ్ ఐటమ్ తయారుచేసి ప్రదర్శించారు. వీపనగండ్లలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మానస మౌలాలీ, ప్రధానో పాధ్యా యులు శిరీష, చైర్మన్ రాముడు , ఆరోగ్యకర భోజనం పై విద్యార్థులకు వివరి ంచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రాణి, క్రాంతి కుమార్, అరుణ తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో..



ఆత్మకూరులో..



వనపర్తిలో..

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలి : జిల్లా అధ్యక్షుడు



కొత్తకోట : కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలో (గడప, గడప కు కాంగ్రెస్.) హాత్ సే హాత్ జో డో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్ప డిన వెంటనే ఏక కాలంలో రూ. 2 లక్షల రైతు రుణ మాఫీ , ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, రూ.500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హాత్ సే హాత్ జోడో యాత్ర లో గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ కీలక హామీలను వివరించారు. అమడబాకుల గ్రామంలో మైనింగ్ పనుల వల్ల ఏనుగు గుట్ట రిజర్వాయర్‌కు పగుళ్లు ఏర్పడే ప్రమాదం ఉందని, తక్షణమే మైనింగ్ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండ ప్రశాంత్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపగు ప్రశా ంత్, టీపీసీసీ మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ సాధిక్, వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అమడబాకుల మాజీ సర్పంచ్ సత్యా రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బోయేజ్, పీ. కృష్ణ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేబీఆర్ గౌడ్, ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, చిన్న చింతకుంట, కొత్తకోట,అడ్డాకుల , అమ డబాకుల మండలాలనాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నట్టల నివారణ

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని జూరాలలో మంగళవారం ఆత్మకూరు పశువైద్యశాల సంచాలకులు డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పిన్నేం చర్ల గ్రామంలో గొర్రెలు ,మేకలకు నటల నివారణ మందులను పంపిణీ చేసినట్లు సిబ్బంది పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలంలో 46, 358 గొర్రెలకు , 4,158మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో జేవీవో నిర్మల, వీఏలు మహిమూద్, గొర్రెలు మేకల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని ప్రీతికి ఘన నివాళి



కొత్తకోట : కళాశాలలో సీనియర్ విద్యార్థి సైఫ్ ర్యాగింగ్ వేధింపుల కారణంగా మనస్థాపానికి గురై ఆత్మహత్యకి పాల్పడి మరణించిన వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మకుశాంతి చేకూరాలని కోరుతూ మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు రెండునిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ యూని యన్ జిల్లా సహా య కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, మండల అధ్యక్షురాలు వనజ కుమారి మాట్లా డుతూ వైద్య విద్యార్థిని ప్రీతి మృతి బాధాకరమన్నారు. ఆమెమృతికి కారణమైన వారిని శిక్షించాలన్నారు.ఈ కార్యక్ర మంలో సీఐ టీయూ జిల్లా ఉపా ధ్యక్షులు బొబ్బిలినిక్సన్, అంగన్వాడీ టీచర్లు ప్రసన్న కుమారి, అన్న పూర్ణ,తస్లీం,సువర్ణ, సావిత్రి, రేవతి, ప్రసన్న, నీరజ, సత్యమ్మ పాల్గొన్నారు.

అంబులెన్స్ వితరణ



ఆత్మకూరు : పట్టణంలోని కృష్ణ బీమా సమృద్ధి యోజన (కేబీఎస్) ఆత్మకూరు బ్రాంచ్ సహకారంతో దాదాపు రూ.18 లక్షల విలువ చేసే అంబులెన్స్‌ను ప్రభుత్వ వైద్యశాలకు అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు డైరెక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భారత రిజర్వ్ బ్యాంక్ కమర్షియల్ బ్యాంకుగా ఆమోదింపబడిన లోకల్ ఏరియా బ్యాంక్ కేబీఎస్‌గా పేర్కొన్నారు. ఈ బ్యాంకుఇంటింటికీ సేవలు అందిస్తున్న బ్యాంకు కేబీఎస్‌గా పేర్కొన్నారు.ఆత్మకూరులో ఈ బ్యాంకును స్థాపించి 21 సంవత్సరాలు పూర్తి చేసుకుని 22 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా సామాజిక సేవలో భాగంగా అంబులెన్స్‌ను ప్రభుత్వ వైద్యశాలకు అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రోత్సహించిన ఆత్మకూరు పట్టణానికి చెందిన సయ్యద్‌షకీల్ చొరవ తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజకుమార్, వైద్యులు నిసార్‌అహ్మద్, వైద్య సిబ్బంది , బ్యాంకు సిబ్బంది, సీఈవో సత్యనారాయణ ,మేనేజర్ సతీష్ కుమార్ రెడ్డి, స్థానిక మేనేజర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



కొత్తకోట : మండలంలోని కనిమెట్ట గ్రామం వాకిటి బాలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు.. మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహనికి పూలమాల సమర్పించి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. గ్రామ అధ్యక్షుడు కోట శ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య , మండల నాయకులు నాగేశ్వర్ రెడ్డి ,ర మేష్, శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు మన్నెంకొండ, మద్దెల వెంకటన్న , ప్రతాప్ రెడ్డి, గణం దెవన్న, వాకిటి నాగరాజు, యది, లక్ష్మణ్, విష్ణు, కొలం పల్లీ,బండ,కొండన్నమందచింటూ, దూత దాసు, ఎల్లన్న పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

పెద్దమందడి : 'కంటి వెలుగు'ను 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దమందడి వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్ అన్నారు.మంగళవారం మండలంలోని మద్దిగట్లలో గ్రామ పంచా యతీ కార్యాలయంలో కంటివెలుగు శిబిరాన్ని వైస్‌ఎంపీపీ రఘు , సర్పంచ్ సుజాత బస్వరాజ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మందులతో పాటు, కళ్లద్దాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జల్, ఎంపీఓ రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సతీష్, మాజీ ఎంపీటీసీ సత్యరెడ్డి, మాజీ సర్పంచ్ పుట్టమోని నారాయణ, నాయకులు బుచ్చిలింగం, నత్తి చంద్రయ్య, రాములు గౌడ్, శివారెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలి

• టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

బోధన రంగంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ మంచిది కాదని, బోధనరంగంలో ఉన్న కాంట్రాక్టు లెక్చరర్స్‌ని కేజీబీవీ సిబ్బందిని క్రమ బద్దీకరించి కాంట్రాక్టు వ్యవస్థనే రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా యూటీఎఫ్ బలపర్చిన పాపన్నగారి మానిక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, వివిధపాఠశాలలో అధ్యాపకులను ఉదేశించి ప్రసంగించారు. కోర్టులో ఉన్న కేసును వెంటనే పరిష్కరించి బాషా పండిట్స్, పీఈటీల ప్రమోషన్స్‌తోపాటు ఉపాధ్యాయుల ప్రమోషన్స్, బదిలీల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానం సీపీఎస్ విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగం పరిరక్షించబడాలంటే, యుటిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన అధ్యాపక, ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.శ్రీధర్ శర్మ, జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఎండీ నసీర్, నాయకులు యాదగిరి, లక్ష్మణ్, వెంకట్, అశోక్, ఎండీ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

చలో గద్వాల కరపత్రం విడుదల

నవతెలంగాణ -కందనూలు

మార్చి 9న గద్వాల జిల్లా కేంద్రంలోని జరిగే దళితజర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదంచేయాలని దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాషాపోగు జాన్ అన్నా రు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో చలో గద్వాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత జర్నలి స్టులు 9న గద్వాలలో జరిగే మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ జిల్లా కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, మీడియా ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



నవతెలంగాణ- కందనూలు

మండల పరిధిలోని శ్రీపురంలోని మండల ప్రజా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, గోవర్ధనచారి, శ్రీనివాస్‌రెడ్డి, పద్మజ, తిరుమలదేవి, ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ -కందనూలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాపన్నగారి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటువేసి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అన్నారు. మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమి టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాజీపేట, బిజినపల్లి, నాగర్‌క ర్నూల్ మండలాలలో పలు విద్యాసంస్థలను సందర్శించి మాట్లాడారు.. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపా ధ్యాయుల సంక్షేమంకోసం ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తారని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం శ్రీధర్‌శర్మ, పూర్వ అధ్యక్షుడు పి.వహీద్‌ఖాన్, జిల్లా కార్యదర్శులు ఎం శ్రీనివాస్, సి తిరుపతయ్య, ఎండీ ఖాజాసలీం, బిజినపల్లి మండల అధ్యక్షుడు టి.కురుమయ్య, శివకుమార్, యాదగిరి పాల్గొన్నారు.

కోడేరు ఎస్సైని సస్పెండ్ చేయాలని వినతి



నవతెలంగాణ -కందనూలు

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోడేరు మండల కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహపై ఎస్సై అవమానకరంగా మాట్లాడి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్పీ మనోహర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు అందుబాటులో ఉండే సీపీఎం మండల కార్యదర్శి నరసింహ సమస్యల కోసం పోలీస్‌స్టేషన్కు వెళ్తే సమస్య వినకుండా ఏకపక్షంగా మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు చేసే నాయకుల పట్ల అవహే ళనగా మాట్లాడుతున్న ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. నాగులపల్లి తండా పొలం విషయంలో బాధితులను తీసుకొని పోలీస్‌స్టేషన్‌కి వెళ్తే మీకెందుకు వారి సమస్య అని నిన్ను పోలీస్‌స్టేషన్‌లో కూర్చోబెట్టి మాట్లాడడమే పెద్ద తప్పు అని చాంబర్లోనే సమస్యపై నిలదీస్తావా అని అతనిపై దుర్భాషలాడుతూ బయటకు గెంటివేయమని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటం చేసే నాయకుల పట్ల అవహేళనగా మాట్లాడటం తగదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు, కందికొండ గీత, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, పొదిల రామయ్య పాల్గొన్నారు.

నిదింతులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

పట్టణంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ పిలుపుమేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్ష డు బద్దుల అజయ్‌యాదవ్ ఆధ్వర్యంలో అమర వీరుల స్థూపం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బద్దుల అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. సీని యర్ విద్యార్థి వేదింపులు తట్టుకోలేక మెడికో డాక్టర్ ప్రీతి ఆత్మహత్య చేసుకొని మృతిచెందడం బాధకరమని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిదింతులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, ర్యాగింగ్ వ్యవస్థ చాలా విద్యార్థులను బలి తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చత్రు నాయక్, మాజీ ఎంపీపీ రామనాధం, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయ కులు కాశన్న యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజియాదవ్, బల్మూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి, కౌన్సిలర్లు రాఘవులు, చందు, ఐఎన్‌టీసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్, యుగంధర్ తిరుపతి గౌడ్, బుచ్చయ్య, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు ముత్యాలు, మండల మహిళా అధ్యక్షురాలు సుశీల పాల్గొన్నారు.



సమ్మెను జయప్రదం చేయండి: సీఐటీయూ

కందనూలు: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1,2,3 తేదీలలో జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్త్రీ శిశుసంక్షేమ అధికారి పీడీ వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లాసహాయ కార్యదర్శి పొదిల రామ య్య కో-శాధికారి గుంపల్లి అశోక్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీలకు టీఏడీఏలు, ఇంక్రిమెంట్స్, ఇన్‌చార్జి అలవెన్స్ తదితర వాటిని పెంచుతున్నట్టు ప్రసార మా ధ్యమాల ద్వారా ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పిన నరేంద్రమోదీ 2023 ఎన్నికలు దగ్గర వస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించ కుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అంగన్వాడీ ఉద్యోగుల సాధనకోసం మార్చి 1, 2,3 తేదీ లలో జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.



ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



కందనూలులో..



తెలకపల్లిలో..

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్‌బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను డీఈవో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి కురుమయ్య అధ్యక్షత వహించి విద్యార్థులు ఏడాది కాలంలో నేర్చుకున్న సైన్స్ అంశాలను ప్రయోగాల రూపంలో ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటినుంచే పరిసరాలపై అవగాహన కలిగిఉండాలని, వినూత్నంగా ఆలోచన చేయాలని సృజనాత్మకంగా ప్రయోగాలు చేస్తూ భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాల న్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు ఎంతో ఆసక్తిగా ఉన్నాయని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, సురేష్‌బాబు, శ్రీలత, భారతి, సుదర్శన్ పాల్గొన్నారు

తిమ్మాజీపేట: మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల గొరిటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో సీవీరామన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొరిటలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన, పాటలు, సైన్స్ పై స్కిట్స్ ప్రోగ్రాం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కోర్స్‌పూర్తిచేసి ఐడియా సబ్మిషన్‌చేసిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఎంఈవో శ్రీనివాసులు, స్పెషల్‌ఆఫీసర్‌సుజాత, జహంగీర్‌భాష, సురేష్, తిరుమల రావు పాల్గొన్నారు.

వంగూరు: మండల కేంద్రంలోని బెల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో మంగళవారం జాతీయసైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు గుండె, ఊపిరితిత్తులు, మెద డు, పిత్తాశయం, క్లోమం పలు అంశాలు నిత్యజీవితంలో ఉపయోగపడే వాటిపై విద్యార్థులు ప్రయోగాలు చేసి గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా క్లుప్తంగా వివరించారు. మానవుడి జీర్ణవ్యవస్థ, రక్తప్రసరణ, శ్వాసవ్యవస్థ తదితర వాటపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వల్లభనేని శ్రీనివాసులుగౌడ్, చైర్మన్ ప్రిన్సిపాల్ మునికృష్ణ, ఉపాధ్యాయ బృందం గేలువయ్య, విష్ణు, రేణుక, యశోద, అలివేల, రుచిక, చిన్మయి తదితరులు ఉన్నారు.

అచ్చంపేట రూరల్: జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో నిర్వహించారు. విద్యార్థులు క్విజ్ పోటీలు, వ్యాస రచన, పాటలు, సైన్స్ పై స్కిట్స్ ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ పాల్గొని విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రయోగాల గురించి అడిగి తెలుసుకుని వారిని విద్యార్థులను ప్రోత్స హించారని ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో మంగళవారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వివిధ అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రదర్శన ఇచ్చారు. చిన్నారుల ప్రదర్శన చూసి హాజరైన అతిథులు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట చారి, రాజేందర్, జగదీశ్వర చారి, రాఘవేందర్, జైపాల్, రామస్వామి, భాస్కర్, షాహీద, పూజిత, బాలమణి, శ్వేత, జయలక్ష్మి, ఆఫియా, ఫర్హీన్, డీన్ తిరుపతయ్య, వైస్ ప్రిన్సిపల్ రమేష్‌కుమార్, ఏవో సుబ్రహ్మణ్యం, ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వాణి మాట్లాడుతూ.. విద్యార్థినులు గాలి పీడనం, ఉష్ణోగ్రత ప్రయోగాలు విద్యార్థులు ప్రయోగాత్మ కంగా వివిధ రకాలైన సైన్స్ బొమ్మలను తమ ఆట ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు అల్వాల అర్జున్‌గౌడ్, షహీన్ బేగం, కవిత, రేవతి, కరుణ, పాల్గొన్నారు.

తెలకపల్లి : విజ్ఞాన శాస్త్రం పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. మంగళవారం జాతీయ సైన్స్‌దినోత్సవం సందర్భంగా మండలంలోని కేకే రెడ్డి పాఠశాలలో సైన్స్ మేళాను పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి సుశీలతో కలిసి ప్రా రంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రయోగాలను పరిశీలించి అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆర్ రమేష్, లక్ష్మమ్మ, మండల రైతు బంధు అధ్యక్షుడు జి మాధవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ బాల గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బాలస్వామి, ఎం శ్రీనివాస్ గౌడ్, కరస్పాం డెంట్ కే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలోపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీవీరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగామండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పాలెంలో మంగళవారం జాతీ యసైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రయో గాలు ముగ్గుల పోటీలు, డ్రాయింగ్, క్విజ్‌పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్ర మా లు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లాస్మెట్‌క్లబ్ ఆధ్వర్యంలో బహు మతుల ను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్‌రెడ్డి, క్లాస్మెట్ క్లబ్ ప్రతి నిధులు గాడి సురేందర్, గంధం వెంకటేష్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పూర్ణ, చంద్రకళ, రాజు, చంద్రమోహన్ రెడ్డి, అధ్యాపకులు కృష్ణయ్య, నాగరాజు, నాగ లింగం, శివ, రామకృష్ణ, రాధకుమారి, సుష్మ, స్వప్న పాల్గొన్నారు.

ఊరుకొండ: మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్సు ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి ఎంఈఓ బాసు నాయక్, మాదారం జీహెచ్‌ఎం వెంకటరమణ, సర్పంచ్ అనిత నాగోజీ, మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే రూపొందించినటువంటి వివిధ సైన్స్ ప్రయోగాలు చూపర్లను ఎంతగానో ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్ సైన్స్ ఉపాధ్యాయులు శివ కుమార్. చెన్నయ్య, యాదయ్య గౌడ్, పత్యా నాయక్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, జాగ్యా భరత్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వంగూరులో..



ఊరుకొండలో..



అచ్చంపేట రూరల్‌లో..



తిమ్మాజీపేటలో..



అచ్చంపేట రూరల్‌లో..



బిజినేపల్లిలో..

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవ తెలంగాణ -కందనూలు

ఇంటర్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్‌తో కలిసి ఇంటర్‌పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలకు 31 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 7112 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంగాను 6191మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 13303మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ కలెక్టర్‌కు వివరించారు. ఫిబ్రవరి 15 నుండి ప్రాక్టికల్స్ ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు ఇంటర్ విద్యాధికారి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మార్చి 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు బస్‌లను సకాలంలో నడపాలని, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు శానిటేషన్ చేపట్టాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉం టుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షిస్తుందన్నారు. 12 పోలీస్‌స్టేషన్ పరిధిలో 12 రూట్లకు పోలీస్ శాఖ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా సిబ్బందితో ప్రశ్నపత్రా లు పరీక్ష కేంద్రాలకు అందించడం, జవాబుపత్రాలు ప్యాకింగ్ పటిష్టంగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో చేపట్టాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, ఇంటర్ నోడల్ అధికారి వెంకట రమణ, విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్, మున్సి పల్ కమిషనర్ యాదయ్య, విద్యుత్, పంచాయతీ, పోస్టల్ సూ పర్డెంట్, పోలీస్ వైద్యశాఖల అధికారులు పాల్గొన్నారు.



వ్యవసాయ న్యూట్రి స్మార్ట్‌పై అవగాహన

తిమ్మాజీపేట:మండలంలోని గ్రామంలో బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం పాలెం విస్తరణ విద్యా సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారు సంయుక్తంగా వ్యవసాయ న్యూట్రి స్మార్ట్ గ్రామంపై అవగాహన శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె పాలెం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మనందరిలో పోషకాలం శాతం తగ్గి అనారోగ్యాల బారిన పడుతున్నారని రైతులు ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న పంటలనే కాక చిరుధాన్యాలు అధిక పోషకాలు ఉన్న పంటలను సేంద్రియంగా పండించే కూరగాయలను తినడం ద్వారా తగినంత పోషకాలు లభించి ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. డాక్టర్ ఎం జగన్ మోహన్ రెడ్డి డైరెక్టర్ విస్తరణ విద్యా సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వ్యవసాయ న్యూట్రి స్మార్ట్ గ్రామం అనే అంశంపై ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఇందుకుగాను ఆవంచ గ్రామాన్ని ఎంపిక చేసినట్టు వారు పేర్కొన్నారు. ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోజు చిరుధాన్యాలతో చేసిన వంటకాలను తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి, మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్, ఏఈవో సాయిరాం, శాస్త్రవేత్తలు డాక్టర్ రాజశేఖర్, జోష్న, రైతుబంధు కో-ఆర్డినేటర్లు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలోని గంగారంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీన్ అసోసియేట్ డాక్టర్ పుష్పావతి మాట్లాడుతూ రైతులు తామే స్వయంగా విత్తనాలను తయారు చేసుకోవచ్చని ఆ విత్తనాలను మరల నాలుగు లేదా ఐదు సంవత్సరాల వరకు వాడుకోవచ్చని పంటలకు తెగులు పురుగులు రాకుండా ముందుగానే జాగ్రత్తలు పాటించి పంట దిగుబడిని పెంచుకోవచ్చని తెలిపారు. డాక్టర్ శశి భూషణ్ కన్వీనర్ దత్తత గ్రామం ప్రస్తుత పరిస్థితులలో చిరుధాన్యాల ప్రాముఖ్యతను వాటితో తయారయ్యే ఆహార పదార్థాలను వాటి వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ పరిద్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



తిమ్మాజీపేటలో..

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

• అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్



నవతెలంగాణ- కందనూలు

నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాలు నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ కలిగిన సరుకులను ఎమ్మార్పీ ధరల్లోనే వినియోగదారులకు అందించాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ వ్యాపారదారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర సరుకులను బ్లాక్‌చేస్తే అధిక రేట్లకు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కిరాణంలో నిత్యవసర సరుకుల ధరల పట్టికను అందుబాటులో ఉంచాలన్నారు. బియ్యం, చక్కెర, పప్పు దినుసులు, నూనెలు నిత్యవసర సరుకులను ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారు, ఎంత స్టాక్ ఉంది ఎంత ధరల్లో విక్రయిస్తున్నారు అనే వివరాల రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. నిత్యావసర సరుకులు, ఆహారపదార్ధలు కల్తీచేసి విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ధరలు నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చా రు. ఆహార కల్తీపై కూడా నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. దాడులు నిర్వహించి ఎక్కడైనా కల్తీకి పాల్పడుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు, డీఎం సివిల్ సప్లై బాలరాజు, మార్కెటింగ్ అధికారిణి బాలమని, వ్యవసాయ శాఖ ఏడీ కనకరాజు, వ్యాపారదారులు, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పోటీపరీక్షల బుక్స్‌పంపిణీ



నవ తెలంగాణ -కందనూలు

నవోదయ, గురుకులపోటీపరీక్షలకు విద్యార్థులకు ఉచితకోచింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ మనోహర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ విచ్చేసి ప్రభుత్వ పాఠ శాలలో చదువుతున్న బాలబాలికలకు మెటీరియల్ అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీకార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఎస్పీ మనోహర్ విద్యార్థులనుఉద్దేశించి మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థినులకు ఉచితంగా మెటీరియల్ అందించినటువంటి ఉద్యోగుల సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కున గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి తగిలి వెంకటపతి, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్, మేవా కో-శాధికారి కోటేశ్వర్, జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి రమేష్‌రెడ్డి, సభ్యులు గడ్డం బాలరాజు, కుమార్, శ్రీనివాసులు, జయన్న తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

వంగూరు: వచ్చే నెల1,2,3 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులు జరిగే సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగులందరూ పాల్గొని జయ ప్రదం చేయాలని సీఐటీయూనాయకులుబండపల్లిబాలస్వామి,శివరాములు పిలుపునిచ్చారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

అచ్చంపేట రూరల్: మండలంలోని రంగాపూర్‌లో బాలవి కాస సాంఘిక సేవాసంస్థ వారి ఆధ్వర్యంలో, సోలార్ ప్యాక్ సహాయ, సహకారాలతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవా రం పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్ష ణ గురించి కళాబృందం పాటల ద్వారా విద్యా ర్థులకు అవగాహన నిర్వహించినట్లు కో- ఆర్డినేటర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. విద్యార్థులకు, తల్లిదండ్రులకు సమా జంలో జరుగుతున్న అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాన్‌పాష మాట్లాడుతూ.. విద్యార్థుల కు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడం గొప్పవిషయమని ఇలాం టి కార్యక్రమాలను మరెన్నో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ట్యూటర్ నాగరాణి, ఉపాధ్యాయులు శివప్రసాద్, సుజిత, విజయలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలు ప్రారంభం



నవతెలంగాణ -కొల్లాపూర్

కొల్లాపూర్ ఈదమ్మ తల్లి జాతర ముగింపు ఉత్సవాలలో భాగంగా అంతర్రాష్ట్ర వృషభరాజముల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం ఈదమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కొల్లాపూర్ ప్రాంతంపై ఆ తల్లి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని.. రైతులు పాడి పంటలతో, సుభిక్షంగా ఉండాలని తల్లిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈదమ్మ తల్లి ఆశీర్వాదంతో ఆలయ పునర్నిర్మాణం చేశామని, ఏప్రిల్ లేదా మే నెలలో అమ్మవారి విగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో కొల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రైతులు, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



నవ తెలంగాణ- ఉండవెల్లి

కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం మానవపాడు మండలంలోని నిరసన చేసినట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుందని ప్రభుత్వం ప్రజలపై భారాలను మోపుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చేస్తుందని వారు విమర్శించారు. ఆదాని అంబానీ లాంటి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఉన్న ఉద్యోగాలు తొలగించే ప్రయత్నం చేస్తుందని వారు పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకానికి నిధులు పెంచాలని నిరుపేదలకు పంపిణీ చేస్తున్న 5కేజీల ఉచిత బియ్యంతోపాటు ఐదుకేజీల సబ్సిడీ బియ్యం పథకాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నరసింహ, సీఐటీయూ నాయకులు మాలిక్ భాష, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ చేయాలి

నవతెలంగాణ-అలంపూర్

ప్రీతి మరణంపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీనియర్ విద్యార్థి వేదింపులు తట్టుకోలేక మెడికో డాక్టర్ ప్రీతి ఆత్మహత్య చేసుకొని మృతిచెందడం బాధాకరమని ఆమె మృతిపై ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిదింతులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



ఉండవల్లి: మండలంలోని బొంకూరులో మంగళవారం అధికారుల సమక్షంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి నెల చివరన ఉన్న తాధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ కేంద్రంలో మండలంలోని పోలీస్, రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవ నిర్వహించారు. గ్రామంలోని సమస్యలపై కుల వివక్షత, అంటరానితనం, రెండుగ్లాసుల పద్ధతి, నిరుపేదల సమస్యలు అక్కడక్కడే పరిష్కరించేందుకు మండలస్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల చొరవతో సమస్యల పరిష్కరించేందుకు సివిల్స్ రైటు డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మనపాడు మండలంలోని చందూరులో అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, డిప్యూటీ తాహసీల్దార్ కిరణ్, ఆర్ఐ రంజిత్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ నరసింహ, పంచాయతీ కార్యదర్శి పరశురాం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ- ఉండవెల్లి

ఆర్థిక పరిస్థితులు బాగా లేక మానసిక ఒత్తిడి గురై ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఇంట్లో దాచి పెట్టిన పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. ఉండవెల్లి మండలంలోని బొంకూరు గ్రామంలో కురువ నరసింహులు(42) ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున అప్పులు భారమై మానసిక స్థితి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగినట్లు తెలిపారు. కోమలో ఉన్న కురువ నరసింహులును కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రాత్రి 8 గంటల సమయంలో తీసుకు వెళ్లినట్లు తెలిపారు. వైద్యులు పరీక్షించిన అనంతరం చనిపోయినట్లు తెలిపారు. భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హామీలు నెరవేర్చడంలో కేసీఆర్ విఫలం

నవతెలంగాణ- వంగూరు

ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని నాగర్ కర్నూల్ డీసీసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. 2014 నుంచి డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు రూ. 7 లక్షలు నగదు, 2019 లో డబల్ బెడ్ రూమ్ లేక రూ.5 లక్షలు నగదు,2023లో డబల్ బెడ్ రూమ్ లేక 3 లక్షల నగదు ఇస్తామని కేసీఆర్ పిట్టలదొర మాటలను నమ్మి ప్రజలు మోసపోరని అన్నారు. ప్రస్తుత కాలములో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రయత్నం చేసిన కూడా అతి త్వరలో ఎన్నికల కోడ్ పడినది అని చెప్పి మాయల పకీరు మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న తర్వాత తప్పకుండా డబల్ బెడ్ రూములు ఇండ్లు ఇస్తానని చెప్పడమే తప్ప, అందులో ఏ ఒక్క మాట కూడా వాస్తవం లేదని ప్రజలు గమనించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంలో నరేంద్ర మోడీ 20 అయితే, రాష్ట్ర ప్రభుత్వంలో కేసీఆర్ 420 అని గమనించాలని అన్నారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అమలు చేయడంలో విఫలమైన స్థానిక ఎమ్మెల్యేను కూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు. 9 సంవత్సరాల లో చేయలేని అభివృద్ధి 9 నెలలలో చేయడానికి సాధ్యం ఎట్లా అవుతుందని, ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్ రావు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామ మల్లయ్య వార్డ్ మెంబర్ రఫీ జంగయ్య దశరథం మొగులయ్య పుల్లయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సామాన్యుల పక్షాన ఫ్రెండ్లీ పోలీసింగ్: ఎస్సై

అలంపూర్: నేరాలు చేసే వారి పక్షాన కాకుండా సామాన్యుల పక్షాన ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని ఎస్సై మహేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కోనేరు ప్రాథమిక పాఠశాలలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని ఆర్ఐ మ ద్దిలేటి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లా డుతూ.. పోలీస్ స్టేషన్ 24 గంటలు తెరచి ఉంటుందని, పోలీస్ సిబ్బంది 24 గంటలు పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ప్రజలుకు ఏ సమస్య వచ్చిన నిర్భయం గా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని ఉన్నారు. నేరాలు చేసే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలందరూ సమానమేనని, తారతమ్యాలు లేకుండా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్న, వార్డెన్ సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ సైన్స్‌దినోత్సవం



ధరూర్‌లో..



ఊట్కూర్‌లో..

నవతెలంగాణ -ధరూర్

పట్టణంలోని వేదవాని పాఠశాలలో మంగళవారం జాతీయసైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితా విష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారు చేసిన ప్రాజెక్ట్‌లు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల హెచ్ఎం ఓమేష్ మాట్లాడుతూ...సైన్స్‌ను ప్రపంచానికి చాటిన మహనీయుడు డాక్టర్ సీవీ రామన్ అని అన్నారు. అనంతరం సీవీ రామన్ చిత్రపటానికి హెచ్ఎం ఓమేష్ ఉపా ధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మనిషిని చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకెళ్లే సాధనమే సైన్స్ అన్నారు. సీవీ రామన్ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచిస్తూ, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ప్రధానోపా ధ్యాయులు నరేష్ అన్నారు. అదేవిధంగా రావుల పల్లి జెడ్పీహెచ్ఎస్ హైస్కూ ల్‌లో జాతీయ సైన్స్‌దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేవుల పల్లిలో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్ట్‌ల ప్రదర్శనలు, ఉపన్యాసాలు, వ్యాసరచన, చిత్రలేఖన, క్విజ్‌పోటీలతో ఘనంగా సైన్స్ ఉపాధ్యాయులు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు విష్ణు, మల్లప్ప, గజేంద్ర, గోపీనాథ్, సుజాత, సురేష్, పద్మ, ఉపా ధ్యాయులు సుమన, రేణుక, లక్ష్మి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి: మానవపాడు మండలంలోని చెన్నుపాడు ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విజ్ఞానం, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ ఆరోగ్యం తదితర అంశాలపై పాఠశాల హెచ్ఎం విష్ణువర్ధన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గట్టు :
మండల పరిధిలోని మాచర్లలో జిల్లా పరిషత్ పాఠశాలలోని హెచ్ఎం నర్సింహులు ఆధ్వరంలో ఘనంగా సైన్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయో గాలు విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపా ధ్యా యులకు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోని విద్యార్థుల తల్లిదండ్రులు, వార్డ్ మెంబర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మండల కేంద్రంలో మంగళవారం శ్రీవాణి విద్యా మందిర్ విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు, డాక్టర్లను సంప్రదించి ప్రజలకు సేవలు చేయడం గురించి పలు అంశాలను డాక్టర్ల విద్యార్థులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరశర్మ, పూర్ణిమ, వినీత, రాఘవేందర్, బాలరాజ్, వరలక్ష్మి, తరుణ్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలు విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు

నవతెలంగాణ- అయిజ

పట్టణ పరిధిలో న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయసైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలు విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు



ఉండవల్లిలో..



అయిజలో..



మరికల్‌లో..

నర్సీలకు తక్షణమే షెడ్ ఏర్పాటుచేయాలి

- మండల అభివృద్ధి అధికారి రమణారావు

నవతెలంగాణ- ఉండవెల్లి

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున నర్సరీలోని మొక్కలు వాడిపోకుం డా ఉండేందుకు తక్షణమే షెడ్ ఏర్పాటుచేయాలని మండల అభివృద్ధి అధి కారి రమణారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జల్లాపురం, చందూరు గ్రామాలను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై పర్యావేక్షణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్సరీలోను వందశాతం మొక్కలు బతికే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మొక్కలను కాపాడే బాధ్యత అందరిపై ఉందని వారు పేర్కొన్నారు. అనం తరం చందూరులో సైన్స్ దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని పాలుపంచుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- కందనూలు

పట్టణంలోని నెల్లికొండ వద్దగల ప్రభుత్వ డిగ్రీ, పీజీ సైన్స్ కళాశాలలో మ్యాథ్స్ సబ్జెక్ట్ బోధించుట కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తాన ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులు పీజీలో కనీసం 55 శాతం మరియు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పీజీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి బోధన అనుభవం కలిగి ఉండాలన్నారు. పీహెచ్‌డీ లేదా నెట్/సెట్ గాని అర్హత కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మీ యొక్క జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో మార్చి 2న సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9491877502 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

ఫొటోయూనియన్ మండల అధ్యక్షుడిగా సిద్ధు

నవతెలంగాణ - ఊరుకొండ

మండల ఫోటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా మొండేల్ల సిద్దును కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు రవి కుమార్, ఊరుకొండ మండల మాజీ గౌరవ అధ్యక్షులు అలీంలు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షులు ఖాజా, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కో-శాధికారి నరసింహ, ప్రచా ర కార్యదర్శి నాగరాజు, సహ కార్యదర్శి బాలు మరియు జిల్లా గౌరవ సహాయ కార్యదర్శి శేఖర్ సాగర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఊరుకొండ, కల్వకుర్తి మండల పాటోగ్రాఫర్లు, పెద్దలు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగానికే ..

- ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్ సింగ్..

నవతెలంగాణ -కందనూలు

పదవీ విరమణ కేవలం ఉద్యోగానికి అని జీవితానికి కాదనిజిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్ సింగ్ అన్నారు. మంగళవారం ఆర్టీసీ డిపోలో చిలుక పర్వతాలు ఏ డీసీ (కంట్రోలర్) గా ఉద్యోగంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు. ఈ పదవీ విరమణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని చిలక పర్వతాలు గౌరమ్మ దంపతులకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీలో పనిచేసే కార్మికులు యోగక్షేమాలపై ఆర్టీసీ యాజమాన్యం ముందుంటుందని అన్నారు. పదవీ విరమణ పొందే సీ.పర్వతాలు మృదు స్వభావం కలిగిన వ్యక్తి అని, తను విధుల పట్ల అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని పేర్కొన్నారు. పర్వతాలు పదవీ విరమణ పొందడం బాధగా ఉన్నప్పటికీ, తన ఇకపై ప్రారం భించే రెండో జీవితం కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ కేవలం ఉద్యోగానికి అని జీవితానికి కాదని సూచించారు. ఆర్టీసీని ప్రజలందరూ ఆదరించి జిల్లాను ముందుండేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది శంకర్ నాయక్, డీవీ స్వామి, భాస్కర్, శ్రీనివాసులు, డీ ఆర్ రెడ్డి,పరశురాములు, శ్రీనివాసులు, వీఎస్ నారాయణ, పిఎస్ రావు, బాలస్వామి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనుమతులు సకాలంలో ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

నవతెలంగాణ- ధరూర్

పరిశ్రమలకు అనుమతులు సకాలంలో ఇవ్వాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు నందు టీఎస్ ఐపాస్, డీఐపీసీ పై పరిశ్రమల శాఖ, ఆర్టీవో, ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టిప్రైడ్ పథకం కింద 12 మంది ఎస్సీ లబ్దిదారులు, ఒకరు ఎస్టీ లబ్దిదారుడికి మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పథకం కింద పురుషులకు 35 శాతం, స్త్రీలకు 45 శాతం సబ్సిడీ మంజూరు చేయడం జరుగు తుందని వివరించారు. సమావేశం లో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యాదగిరి, ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, టీఎస్ ఐఐ సీ మేనేజర్ శ్రీనివాసులు, డీఐ సీసీఐ కోఆర్డినేటర్ సోమశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి: డీఈవో

నవ తెలంగాణ -ఊట్కూర్

పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని జిల్లా విద్యాధికారి లియఖత్ అలీ అన్నారు. మంగళవారం జాతీయ సైన్స్ దినోత్స వాన్ని పురస్కరించుకొని నిల్ గుర్తి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో సైన్స్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయా రు చేసిన ప్రయోగాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రయోగాల ఏర్పాటుపై విద్యార్థులను ఆయన అడిగి తెలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ అనేది మానవ జీవితంలో ఒకభాగం, ఆది మానవుడిని ఆధునిక మానవుడి స్థాయి వరకు తీసుకెళ్లింది సైన్స్, రాయి రాపిడితో మొదలైన మానవుడి ఆలోచన నేడు అణు బాంబు తయారీ వరకు చేరిందన్నారు కారణం సైన్స్, స్వర్గీయ సీవీ. రామన్ రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన సందర్భంగా నేడు సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు విద్యా ర్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు ఉపాధ్యాయులు నూతన ఆవిష్కరణలు పట్ల ప్రోత్సాహం కల్పించాలన్నారు. మట్టిలోనే మాణిక్యాలు ఉంటాయి అని గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లోనే తార్కిక ఆలోచన విధానం ఎక్కువ ఉంటుంద న్నారు. ప్రతీది న్యూటన్ లా ప్రశ్న కోణంలో ఆలోచిస్తే ఆ వచ్చే సమాధానమే నూతన ఆవిష్కరణ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంకు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ లియాకత్ అలీతో పాటు, మండల విద్యాధికారి వెంకటయ్య, గ్రామ సర్పంచ్ యశోదమ్మ, గ్రామ ఎంపీటీసీ సభ్యులు వీర రాఘవ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మా రెడ్డి, చైర్మన్లు నర్సిములు, మక్బూల్ ఖాన్, ఉపాధ్యాయులు పద్మ సునీత,వెంకటప్ప, సుజాత, సలాం,లియకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి కృషి



నవ తెలంగాణ -ఊట్కూర్

గ్రామ అభివృద్ధి తమ లక్ష్యమని గ్రామసభలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు ఎల్లప్పుడూ కృషిచేస్తామని సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గ్రామపంచాయతీ భవనం వద్ద గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామఅభివృద్ధి పై ప్రజల సమక్షంలో చర్చించి పలు అభివృద్ధి పనులను తీర్మానం చేశారు. పించన్ల పంపిణీ వ్యవహారంలో అక్ర మాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శిపై ఉందని స్థానిక ప్రజా ప్రతి నిధులు ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుమారెడ్డి మాట్లాడు తూ.. లిస్టులో ఉన్న అర్హులైన వారికి పించన్ డబ్బులు వేలిముద్ర పెడితేనే ఇవ్వడం జరుగుతుందన్నారు. పింఛన్ దారులకు ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హనుమంతు, ఉప సర్పంచ్ హిబాదుల్ రహిమాన్, పంచాయత్ కార్యదర్శి సుమారెడ్డి, వార్డ్‌మెంబర్లు, అంగన్వాడీటీచర్స్, ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తులు దాడి : కేసు నమోదు

నవ తెలంగాణ -ఊట్కూర్

గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో కేసు నమోదు అయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై రాములు తెలిపిన విరాలు ప్రకారం.. ఉట్కూరు గ్రామానికి చెందిన ఎండీ ముజాహిద్ అనే వ్యక్తి నారాయణపేటలో గ్లాస్ ఫిట్టింగ్ వర్క్ చేస్తాడు యధావిధిగా తేదీ 27. 2.2023న రాత్రి 9 గంటలకు నారాయణపేటలో గ్లాస్ ఫిట్టింగ్ పని పూర్తి చేసుకుని తిరిగి బయలుదేరినట్లు బాధితుడు తెలిపినట్లు పేర్కొన్నారు. దాదాపు రాత్రి 10 గంటలకు తిప్రస్ పల్లి గ్రామం దాటిన తర్వాత నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు రెండు బైక్ లతో వెంబడించారని తెలిపారు. వాళ్ళ ఆయన్ని బెదిరించి చేతులతో కొట్టారని పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా ప్రపంచ టైలర్స్ డే

నవతెలంగాణ -ధరూర్

ప్రపంచ టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని 37వ వార్డులో టైలర్ యూనియన్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టైలర్ యూనియన్ సభ్యులు చైర్మన్‌కి వినతిపత్రం ఇచ్చి వారి సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టీ.శ్రీను, శ్రీమన్నారాయణ, మహేష్ కృష్ణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ యూసుఫ్, నాయకులు రంజిత్, జుబేర్ పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- ఊట్కూర్ :

ఉపాధిపనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కాళప్ప అన్నారు. మంగళవారం మండల పరిధిలోనిమల్లేపల్లిలో ఎన్ఆర్‌జీఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు ఎంతమంది వచ్చారు, వారు పనిచేసే విధానాన్ని పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ.. ఉపాధిపనులను కూలీలు సద్వినియోగం చేసుకొని ఉపాధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్‌తోపాటు కూలీలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులుచేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ -ఉండవెల్లి

హైదరాబాద్‌లోని ఉన్నతాధికారులతో పలుఅభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అబ్రహం తెలిపారు. మంగళవారం హైదరాబాదులోని ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీరింగ్ రవీంద్రరావు, రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ శ్రీమతి శ్వేతమహంతి, వైద్యవిధానపరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్‌తో చర్చించి పలు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. నియోజకవర్గంలోనూ రోడ్లు, వైద్యం తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు తెలిపినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పప్పు శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- ఉండవెల్లి:

రైతులకు అందుబాటులో పప్పుశనగల కొనుగోలు కేంద్రాన్ని కనుగొట్ల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మంగళవారం నాడు చౌరస్తాలోనే మార్కెట్ యార్డులో ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పప్పు సెనగలు కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో పాటిస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని చైర్మన్ గజేంద్ర రెడ్డి తెలిపారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధర ప్రకారము లబ్ది పొందాలని వారు కోరారు. ఆన్లైన్లో నమోదు చేసుకుని రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాష ఇన్చార్జి సీఈవో భరత్ సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.